


# బానిస

నగేష్ వయసు ఇరవై నాలుగు. బేంక్‌లో ఆఫీసర్. మెటిల్డాతో ప్రేమలో పడ్డాడు. మెటిల్డా అతను పనిచేసే డివిజనల్ ఆఫీస్‌లో క్లర్క్.

ప్రేమలో పడ్డవాళ్ళు చాలా మంది చేసే పనులన్నీ చేసారు ఇద్దరూ. ఏ సి. హోటల్‌కెళ్ళి కాఫీ తాగి రెండు గంటలు కూర్చుని మాట్లాడుకోవటం, సినిమాకివెళ్ళడం, టేంక్ బండ్‌కి, జూపార్కుకి నగేష్ స్కూటర్‌మీద ఉస్మాన్‌సాగర్‌లోని పార్కుకి, తిరిగి వస్తూ గోల్కొండ కోటకి వెళ్ళటం, తన స్నేహితుడింటికి టికి వెళ్ళటం...

సంగతులన్నీ పేపర్లో పడ్డంత తేలికగా నగేష్ తండ్రికి, మెటిల్డా తల్లికి తెలిసాయి.

ప్రేమలో పడ్డ జంట తలిదండ్రులు చాలామంది చేసే పనులన్నీ చేసారు ఇద్దరూ. ఆ సంబంధం తమ కిష్టంలేదని స్పష్టం చేసారు. చేసుకుంటే ఇంక ఆ ఇంటి గడపతొక్క కూడదని శాసించారు. చచ్చిపోతామన్నారు. చెల్లెళ్ళకి పెళ్ళిళ్ళు కావన్నారు. కులాంతరమేగాక, మతాంతర వివాహం అసలు భరించలేమన్నారు. ఇదన్నారు. అదన్నారు. ఏమన్నా నవ ప్రేమికులిద్దరూ చలించలేదు.

"అదివాడికేదో మందు పెట్టింది" నగేష్ తల్లి కళ్ళు వత్తుకుంది. రిజిష్టర్ మేరేజ్ చేసుకోబోతున్నారని తెలిసి.

"వాడు దీనికేదో మంత్రం వేసాడు" మెటిల్డా తల్లికూడా కళ్ళు వత్తుకుంది. మర్నాడు రిజిష్టర్ మేరేజ్ అనగా నగేష్ తండ్రి కొడుకుని మరోసారి ఆ ప్రయత్నం విరమించుకోమని అర్థించాడు.

"నో ఫాదర్" చెప్పాడు నగేష్.

కూతుర్ని తల్లి ఆఖరి సారి కోరింది ఆ వివాహం రద్దు చేసుకోమని.

"నో మదర్" చెప్పిందిమెటిల్డా.

"నువు దానికి బానిసయ్యావు" అరిచాడు నగేష్ తండ్రి.

"మా మధ్య వున్నది ప్రేమ. బానిసత్వం కాదు" చెప్పాడు నగేష్.

ఇద్దరికి రిజిస్ట్రార్ ఆఫ్ మేరేజెస్ ఆఫీస్‌లో వివాహం అయింది. ముందరే తీసుకున్న ఇంట్లో వేరు కాపరం పెట్టారు.

మొదటి రాత్రి...

నగేష్ గోల్డ్‌ఫ్లేక్ కింగ్‌సైజ్ ఫిల్టర్ సిగరెట్ తీసి నోట్లో ఉంచుకున్నాడు. వెలిగించుకోపోతుంటే చెప్పింది మెటిల్డా.

"వద్దు"

"ఏం?" అడిగాడు.

"నాకు సిగరెట్ పొగ పడదు"

ఇక ఉండలేక సిగరెట్ వెలిగించాడు రాత్రి.

"వద్దు డార్లింగ్" చెప్పింది మెటిల్డా.

"ఈ ఒక్కటే"

అగ్గిపుల్ల గీసి సిగరెట్ వెలిగించాడు నగేష్.

"డార్లింగ్ నువు లేకుండా నే బ్రతకలేను. మా నాన్న అన్నారు నేను నీకు బానిసయ్యానని. అది నిజమే అనిపిస్తోంది" చెప్పాడు నగేష్ ప్రేమగా మెటిల్డా చేతిని రాస్తూ.



నోట్లోంచి దాన్ని తీసేసాడు.

"సిగరెట్ మానెయ్'' చెప్పింది.

"నీ మొదటి కోరిక అందులో మొదటిరాత్రి కోరింది తీర్చకుండా వుండలేను" సిగరెట్ పాకెట్ కిటికీ లోంచి వీధిలోకి గిరాటేసాడు.

ఆనందంగా వారం గడిచింది. ఆనందంగా రెండు వారాలు గడిచాయి. ఆనందంగా నాలుగో వారం నడుస్తోంది.

మెటిల్డా మెత్తగా నవ్వి చెప్పింది.

"నగేష్. నిజం కాదు"

"కాదా?"

"కాదు. తలిదండ్రులని ఎదిరించి, కులాన్ని మతాన్ని కాదని నన్ను చేసుకున్నప్పుడున్న ధైర్యం సిగరెట్ మానేయడంలో లేదనకు. నువు నాక్కాదు. సిగరెట్‌కి బానిసవి" చెప్పింది చిన్నగా నిట్టూర్చి.

❋